Regd. No. H/NL 18

ఒక్కప్రతి 40 పైసలు

శుక్రవారం 2-8-74

'ఆల్‌విటాల్'

నరముల పటుత్వము, రక్తపుష్టి
వీర్యశక్తి కలిగించి నూతనతేజస్సు
నొసంగును.
220 మి. లీ. రూ 6-50 లు
450 మి. లీ. రూ 12-00 లు
అన్ని మందులషాపులలోను దొరకును
కోరినవారికి శాంపిలు ఉచితం.
వి. యస్. ఫార్మా
రాయాజీవీధి, నెల్లూరు

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 46 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 31

ప్రొగ్రెసివ్ ఫిలిమ్ అసోసియేషన్
ప్రదర్శించు
సత్యజిత్ రాయ్ అవార్డ్ విన్నర్
"ప్రతిద్వంది"
4-8-74 తేదీ ఆదివారం
ఉదయం 10 గంటలకు
నెల్లూరు విజయమహల్‌లో

# ఆంధ్రకు మరొక కొత్తపార్టీని దింపుతున్నాడు లచ్చన్న!

( మా హైదరాబాదు విలేఖరి )

గడ్డికన్ను మూసినా, తెరచినా ఒక్కటే నని కొందరు ఆమోదించరు. అందుకనే నల్లకళ్ళద్దాలు పెట్టుకొనో, మరోవిధంగానో యథార్థాన్ని కప్పిపుచ్చుకోవాలని యత్నిస్తుంటారు. అటువంటి ప్రయత్నమే జాతీయస్థాయిలోనూ, రాష్ట్రస్థాయిలోనూ పనికట్టుకొని కాంగ్రెసుకు ప్రత్యామ్నాయ రాజకీయపార్టీ నిర్మాణం చేయాలని పడే తాపత్రయం.

### ఉపరాష్ట్రపతిత్వం జెట్టీకి పోయింది!

ఉపరాష్ట్రపతిత్వానికి కాంగ్రెస్ అభ్యర్థిగా ఒరిస్సాగవర్నరు శ్రీబి.డి. జెట్టి నియమింపబడినాడు. ఇది ఏనాడో జరిగిన నిర్ణయం. శ్రీ జెట్టి మైసూరుముఖ్యమంత్రిగా, పాండిచ్చేరి లెఫ్టినెంటు గవర్నరుగా పనిచేసి, ఒరిస్సా గవర్నరై, ఇప్పుడు ఉపరాష్ట్రపతిగావరింపబడుతున్న అదృష్టశాలి. ఆ పదవినధిష్ఠిస్తున్న మొదటి కర్నాటకుడాయన.

ఉపరాష్ట్రపతిత్వం బెజవాడ గోపాలరెడ్డిగారికి రాగలదనే వదంతులు మొదట్లో బలంగావుండినాయి. దేశంలోని అన్ని పత్రికలూ వూహాగానం చేశాయి. ఇస్తే పుచ్చుకోవడం తప్ప, అడిగి తెచ్చుకోవడం; సిఫారసు చేయించుకోవడం, అలవాటు లేనివాడు శ్రీ గోపాలరెడ్డి. ఈ అవకాశం అందువల్లనే పోయిందేమో!

గత లోక్‌సభ మధ్యంతర ఎన్నికలలో తిన్నదెబ్బకు కొన్ని రాజకీయపార్టీలు సొమ్మసిల్లి పడ్డాయి. కాంగ్రెసు గెలవడానికి, ఇతరపార్టీలు ఓడిపోవడానికి వారెన్ని కారణాలుచెప్పినా నిజంమాత్రం ఒక్కటే– అది కాంగ్రెసు జగన్నాథరథ వేగానికి తట్టుకోలేకపోవడం. తర్వాత జరిగిన వివిధ రాష్ట్ర శాసనసభల ఎన్నికల ఫలితాలుకూడా ప్రతిపక్షాలకు చాలావరకు వ్యతిరేకమే అయినాయి. కాంగ్రెసులో వచ్చిన చీలికలు ప్రతిపక్షాలకు బలం కలిగిస్తాయని భ్రమించారు కొందరు రాజకీయ పరిశీలకులు.

అసలు నిజంగా కాంగ్రెసుకు ప్రత్యామ్నాయ రాజకీయపార్టీ ఏర్పడగల అవకాశం స్వతంత్రపార్టీకివుండింది. రాజాజీవంటి నాయకుడు సారధిగా వెలసింది. అనాడే కాంగ్రెసులో చీలికలువస్తే స్వతంత్రపార్టీ బలపడివుండేదికూడా. కాంగ్రెసునుండి వేరుపడి కొద్దిమందిమాత్రం స్వతంత్రలో చేరారు. పండిట్ నెహ్రూవంటి నాయకుడు కాంగ్రెసుకు అధినేత కావడంకూడా స్వతంత్రపార్టీ మితవాదధోరణికి అడ్డు తగిలింది. పైగా స్వతంత్రపార్టీలో కొందరికి కాంగ్రెసు వ్యతిరేకమే లక్ష్యమయితే, మరికొందరికి కాంగ్రెసుప్రబోధించే అతివాద వైఖరి, కమ్యూనిస్టుల వ్యతిరేకత ముఖ్యమయినది. అసలు మతాధికారి రాజాజీకి నెహ్రూ మంచివాడు, నెహ్రూ విధానాలు చెడ్డవి అనే బ్రూటస్ వాదం వరవడి అయింది. తమకు భత్యదాయులు లభించే పెట్టుబడిదారులకు, మహారాజులకు, భూస్వాములకు కొందరలోనే స్వతంత్రపార్టీపై భ్రమలు తీరాయి. ఎంత గాంభీంచినా కాంగ్రెసు పెద్దపులితోనే స్నేహంగా ఉండాలనే నిర్ణయంతో స్వతంత్ర అంటే వారి ఉత్సాహం నీళ్ళుకారిపోయింది.

రాజాజీ అస్తమయంతో పరస్పరవిరుద్ధ భావమయమయిన స్వతంత్రపార్టీ నిర్మానుష్యమయిన రైల్వే ప్లాట్‌ఫారం కావచ్చింది. ఎవరికి తోచిన రైలు వారు ఎక్కడం ప్రారంభించారు. చాలామందికి మళ్ళీ కాంగ్రెసు రైలే బాగనిపించింది. ఒకప్పుడు కాంగ్రెసులోనేవుంటూ స్వతంత్రపార్టీ విధానాలను ప్రబోధించేవాళ్ళు యీ మార్పుతో నిరుత్తరులయ్యారు. లోక్‌సభ మధ్యంతర ఎన్నికలు, తర్వాత వచ్చిన రాష్ట్ర ఎన్నికలలో స్వతంత్రపార్టీ నామమాత్రంగా మిగిలింది. గుళ్ళోపూజలు, పునస్కారాలు లేక పోయినారుపిపక్షులు ఆ గుడిని వదలనట్లు కొందరు స్వతంత్రపార్టీ వదలకుండా మిగిలారు.

మొన్న ఉత్తరప్రదేశ్ ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్‌లో ప్రకాశం తుల్యుడయిన చరణ్‌సింగ్‌పార్టీ భారతీయ క్రాంతిదళ్ చెల్పితేనే సరికి కాంగ్రెసును త్రొక్కేయగల ప్రతిపక్షం నిర్మించాలనే యోచన ఆయనకు కలిగింది. సన్నాహాలు ప్రారంభించాడు. కాని జాతీయస్థాయిలో రాజకీయపార్టీ ఒక్కటే ఆయనతో ఏకీభవించింది. అది స్వతంత్రపార్టీ. ఆ పార్టీ అధ్యక్షతతో పిసుగెత్తికాపోలు పీలామోడికే గణం పూనింది. కలిసివస్తుందనుకున్న జనసంఘం, పాతకాంగ్రెసు చూపిన మొదటి ఉత్సాహం క్రమంగా సన్నగిల్లింది. చిన్నాభిన్నమయిన సంయుక్త సోషలిస్టు పార్టీ శకాభళి అంది. ఏకోనారాయణగా ఉన్న బలరాజ్ మధోక్ తందానా అన్నాడంటే ఆయన లోకతాంత్రికదళ్‌నదికూడా సాగర సంగమానికి అంగీకరించింది అన్నమాట.

ఈ లోగా చరణ్‌సింగ్‌గారి భారతీయ లోకదళ్ శాఖను ఆంధ్రప్రదేశ్‌లోకూడా ఏర్పరచాలని గౌతుల్చన్న కృషి ప్రారంభించాడు. లోకదళ్ సర్దారు కావాలనుకున్నాడు. ఎలాగూ రంగాగారితో సహా ప్రముఖులంతా స్వతంత్రపార్టీ గుడారం నుండి నిష్క్రమించారుకదా! అటు ఆలిండియా పార్టీకూడా జెండా పీకేయడానికి పిలామోడీ నిశ్చయించాడుకదా! వెలుతురు ఉండగానే ఇల్లు సర్దుకోవడం వివేకవంతుల లక్షణం అని లచ్చన్నకు తెలుసు. దాకహాస్తి ఎన్నిక ముందూ, వెనుక వాతావరణంతో స్వతంత్రపార్టీ

—తరువాత 7 వ పేజీలో

## షష్టిపూర్తి సన్మానం



18 తేదీ టౌనుహాల్లో మహావైభవంగా షష్టిపూర్తి వేడుక జరుపుకున్న శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డికి షష్టిపూర్తి సంఘం తరపున రజత పేటికలో సన్మానపత్రం సమర్పిస్తున్నారు శ్రీ ఆనం వెంకటరెడ్డి. (మరోచిత్రం 5 వ పేజీ)

విద్యానగర్ రోటరీ

ఉచిత నేత్ర శిబిరం

ఆగస్టు 7 నుండి 9 తేది వరకు పరీక్షలు
10, 11 తేదులలో ఆపరేషన్లు

పద్మశ్రీ డాక్టరు శివారెడ్డి
పర్యవేక్షణలో జరుగును

విద్యానగర్ కళాశాల భవనాలలో నిర్వహింపబడును.

ఆపరేషన్లు పొందిన రోగులకు

★ ఉచిత చికిత్స ★ ఉచిత పడక, భోజనం
★ ఉచితంగా మందులు ★ ఉచితంగా కంటి అద్దాలు
★ రోగితో వచ్చిన ఒకవ్యక్తికి ఉచిత భోజనవసతి

అత్యధిక సంఖ్యాక ప్రజలు ఈ మహదవకాశాన్ని వినియోగించుకోవాలి!

మార్గం : విద్యానగర్ – గూడూరు రైల్వేస్టేషన్, బస్టాండునుండి 16 మైళ్ళ దూరమునవున్నది.
బస్ సౌకర్యము కలదు.

—రోటరీ ఐ క్యాంపు కమిటీ.

# శివారెడ్డి దృష్టిదాన మహాయజ్ఞం



డాక్టర్ శివారెడ్డి నేత్ర శిబిరాల్లో ఒకటి

* 15 ఏళ్లలో 38 శిబిరాలు
* 4½ లక్షలమంది రోగుల పరీక్ష
* 35 వేలమందికి ఆపరేషన్లు

"సర్వేంద్రియాణాం నయనం ప్రధానం" అంటారు. కన్నుకాలు అని కూడా అంటారు. అంటే మనిషికి అన్నిటి కంటె కన్నే ముఖ్యమైనదని వేరే చెప్ప నక్కరలేదు. కాలులేక పోయినా ఒకి రకం; కన్నులేకుంటే లోకమేలేదు. అటువంటి కంటిని, చూపును ప్రసాదించేవారు మానవ మాత్రులుకారు; వారిని దైవసమానులుగా భావించవచ్చు.

### పరిశీలకుడు

మనదేశంలో గుడ్డితనం చాల ఎక్కువగావుంది. గుడ్డితనానికి పొరలు ముఖ్యమైనకారణం. పొరలవల్ల ప్రతినూరు మందిలో ఒకరు చూపును కోల్పోయి వున్నారు. పొరలనేవి తీసివేయగలిగినవి; చూపును మామూలుగా తేగలిగినవి. ఇది కాక ఇంకా అనేక కారణాలవల్ల అంధత్వం ప్రాప్తిస్తుంది. కాని దాదాపు అన్నిరకాల అంధత్వానికి ఇప్పుడు చికిత్సలున్నాయి, ఆపరేషన్లున్నాయి; అవకాశాలే తక్కువ. అవకాశాలంటే తగినన్ని కంటి వైద్యశాలలు లేకపోవడం; ప్రజల్లో అధిక సంఖ్యాకులు అజ్ఞానము, అమాయకత్వానికితోడు ఆర్థికంగా అడుగున పడివుండడంవల్ల, కంటి వైద్యం అందరికీ అందుబాటు కావడం లేదు. అందువల్లే చూపులేని అభాగ్యులు ఎక్కువగా కన పడతారు.

పొరలనేవి సంప్రదాయిక్కు పైబడినవ్వేరు. పూర్వమైతే ఈ పొరలకు మొరకు వైద్యంతప్ప, శాస్త్రీయమైన శస్త్రచికిత్సలేదు. ఈ రచయితకు బాగా జ్ఞాపకం —మా నాయనమ్మ ఒక సాహెబుచేత సూదిలాంటి పరికరంతో పొర తీయించుకున్న దృశ్యం జ్ఞాపకానికొస్తుంటుంది. మైకం గియ్కంలేదు; ఒళ్ళొదిలోమంటుంటే పొరతొలగించేవారు. ఇది ఎప్పటి సంగతోకాదు; బహుశా 1935 ప్రాంతం అని జ్ఞాపకం. జనసామాన్యానికి ఆనాడు అందుబాటులో వుండిన శస్త్రచికిత్స అది. దానివల్ల పొర తొలగించబడిన కన్నేకాక, మంచికన్నుకూడా ఒక్కొక్కప్పుడు పోయేది; అలాంటివారు తీవద్వాళ్లా బ్రతకవలసివచ్చేది. ఇప్పుడు అటువంటి నాటు ఆపరేషన్లు ఎక్కడైనా వున్నాయో ఏమో తెలియదుకాని, చేయించుకునేవారు మాత్రం దాదాపు లేరనే చెప్పవచ్చు. ప్రజల్లో చైతన్యం వచ్చింది; శాస్త్రీయజ్ఞానం పెంపొందింది. దానికి అనుగుణంగా సౌకర్యాలు పెరగకపోవడమే శోచనీయమైన విషయం.

కంటి వైద్యానికి సంబంధించి ప్రజావసరాలను తీర్చగలిగిన స్థితిలో మన ప్రభుత్వాలులేవు. కంటివైద్యమేకాదు; ఏ వైద్యం కూడా చాలినంతగాలేదు. ఉన్నసౌకర్యాలు నగరాలు, పట్టణాలకే పరిమితం. పల్లె ప్రజలకు దేవుడే దిక్కు. అటువంటి దేవుళ్ళే ఆనాటి డాక్టర్ మోడీ, ఈనాటి డాక్టర్ శివారెడ్డి ప్రభృతులు. స్థానిక సేవా సంస్థల సహకారంతో వీరు నిర్వహించే దానికి, ఎంతమంది ఆపరేషన్లు చేయబడిన వారికైనా సౌకర్యాలు కల్పించడానికి సిద్ధంగా వున్నారు; విపుల సన్నాహాలు చేస్తున్నారు.

లోగడ నెల్లూరులో డాక్టర్ ఎం. సి. మోడీ క్యాంపులు ఒకటి రెండు జరిగాయి. వి. ఆర్. కాలేజి గ్రౌండు పట్టనంతమంది రోగులు వచ్చారు; ఆనాడు మోడీ అంటే నేత్ర రోగులపాలిట ఆశాజ్యోతి. ఇటీవల మోడీ రావడంలేదు; క్యాంపులు ఏర్పాటు చేయబడడంలేదు. మోడీ శిబిరాలకు— డాక్టరు శివారెడ్డి శిబిరాలకు ఎంతో తేడా

—గారవ 8 వ పేజీలో



పద్మశ్రీ డాక్టర్ శివారెడ్డి

విస్తారమైన ఉచితనేత్ర శిబిరాలు సామాన్య ప్రజలకు ఎంతగానో ఉపకరిస్తున్నాయి. అటువంటి శిబిరం ఒకటి ఆగస్టు 7 తేది విద్యానగర్‌లో ప్రారంభం కాబోతున్నది. విద్యానగరంగా ప్రారంభమైన ఆ ప్రదేశం సేవా నగరంగాకూడా విస్తరిస్తుండడం సంతోషకరమైన విషయం.

విద్యానగర్ రోటరీక్లబ్బు చేపట్టిన మహోన్నత మానవతా కార్యక్రమం యిది. నెల్లూరు రోటరీక్లబ్బు అనేక నేత్రశిబిరాలను నిర్వహించింది; కాని స్థానిక డాక్టర్లతో, చిన్నఎత్తున నడచిన శిబిరాలివి. విద్యానగర్ శిబిరం అలాంటిదికాదు— దేశంలో, రాష్ట్రంలో అఖండులైన నేత్ర వైద్యనిపుణులుగా పేరుగాంచినవారితో, భారీఎత్తున జరుగబోతున్న శిబిరం ఇది. డాక్టరు శివారెడ్డి శిబిరం నెల్లూరుజిల్లాలో ఇది రెండవది. మొదటిది 1971 జూన్‌లో కావలిలో జరిగింది. విశ్వోదయ రెక్టార్ శ్రీ దొడ్ల రామచంద్రారెడ్డి చొరవతో జరిగిన శిబిరం అది. పన్నెండువేలమందిరోగులు పరీక్షింపబడి, ఏడువందలమందికి ఆపరేషన్లు జరిగిన శిబిరం అది. ఇప్పుడూ విద్యానగర్ రోటరీ శిబిరానికి వెనుకవున్న చైతన్యశక్తి రాజ్యసభసభ్యుడు శ్రీ జనార్దనరెడ్డి కావడం విశేషం. విద్యానగర్ శిబిర నిర్వాహకులు ఎన్నివేలమంది రోగులనైనా స్వీకరించ


ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీబోర్డు, ఆపరేషన్ డివిజన్, కావలివారి భూమి మక్తాకిచ్చుటకు

## టెండరు నోటీసు

డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు కావలి వారి పరిధిలోని, గండవరం మరియు బుచ్చిరెడ్డిపాళెం ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్లలోని షుమారు నాలుగు ఎకరముల భూమిని ఒకసంవత్సరమునకు కౌలకిచ్చుటకు డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు, కావలివారిచే 19-8-74 తేది 15-00 గంటలవరకు స్వీకరించబడును. అదేరోజు 16-00 గంటలకు టెండరుదార్ల లేక వారి అనుమతిపొందినవారి సమక్షమునగాని టెండర్లు తెరువబడును.

టెండరు షెడ్యూలు మరియు స్పెసిఫికేషన్లను 1-8-74 తేది తర్వాత డివిజనల్ ఇంజనీరు ఎలక్ట్రికల్ ఆపరేషన్‌వారినుండి నేరుగాగాని పోస్టుద్వారాగాని పొందవచ్చును.

ఆర్. వెంకయ్య,
డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు, ఆపరేషన్, కావలి, ఫోన్: 78.



ఓమ్

**యోగీభవ** ఆధ్యాత్మిక మాసపత్రిక

పుణ్యభరతమాత బిడ్డలారా! చందాదారులుకండి!
జన్మ ధన్యమొనర్చుకొండి!!

ఇట్లు సంపాదకులు: స్వామి వెంకటరమణాజీ,
శ్రీ కె. వి. ఆర్. గారి బంగళా, 17/498 పాతపోస్టాఫీసురోడ్డు,
(లీలామహల్ సమీపమున) నెల్లూరు-1.



## విజయీభవ!

నెల్లూరు రిట్రీడింగ్ కంపెనీ

ప్రారంభోత్సవ సందర్భంలో
వారికి నా హృదయపూర్వక
శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను

ఫ్యాక్టరీ దినదినాభివృద్ధిగాంచి
యజమానులకు, నెల్లూరుకు
లాభదాయకము, కీర్తిప్రదము
కావాలని నా ప్రగాఢ ఆకాంక్ష.

అత్తిపల్లి మల్లారెడ్డి
పడుగుపాడు

(ఫోన్: కోవూరు-45)

నెల్లూరుజిల్లా ఆర్థికపరిస్థితుల పరిశీలన

# శ్రీకాకుళం కంటే మెరుగైన స్థితిలో లేదు నెల్లూరు జిల్లా!


**డాక్టర్ ఎం. ఎల్. కాంతారావు**
ఎం. ఎల్. పిహెచ్ డి.

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి శాయశక్తులా కృషిచేస్తున్నట్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పదేపదే చెపుతున్న ఈ తరుణంలో, రాష్ట్రం లోని ఇతర జిల్లాలతో పోల్చినప్పుడు ఆర్థికంగా నెల్లూరు జిల్లా స్థానమేమిటో తెలిసికోవడం అవసరం. చిల్లర తగాదాలను, విభేదాలను విస్మరించి, జిల్లా అభివృద్ధికి తోడ్పడవలసినదిగా ముఖ్యమంత్రి నెల్లూరజిల్లా పర్యటనలో జిల్లా రాజకీయవాదులకు చేసిన విజ్ఞప్తిని ఈ సందర్భంలో గుర్తు చేయడం కూడా చాల అవసరం. ఆర్థికంగా జిల్లా అసలైన స్థానమేమిటో గుర్తుచేస్తే, జిల్లా అభివృద్ధికి కొంతమేలు కలుగవచ్చునన్నది ఈ వ్యాసం ముఖ్య ఉద్దేశ్యం.

రాష్ట్రంలోని 21 జిల్లాలలో నెల్లూరు జిల్లా జనాభాదృష్ట్యా 16 వ స్థానాన్ని, వైశాల్యందృష్ట్యా 11 వ స్థానాన్ని ఆక్రమిస్తుంది. రాష్ట్రంలోని మొత్తం జనాభాలో నెల్లూరుజనాభా 3.71 శాతం. యావద్రాష్ట్ర వైశాల్యంలో నెల్లూరజిల్లా వైశాల్యం 4.71 శాతం. చాలా జిల్లాలకన్నా నెల్లూరుజిల్లా జనసాంద్రత తక్కువ. జిల్లాలోనిమొత్తం జనాభాలో 19.7 శాతం షెడ్యూలు కులాలకు, 8.1 శాతం షెడ్యూలు తెగలకు చెందుతారు.

నెల్లూరు బియ్యం దేశవ్యాప్తంగా పేరు కలిగి ఉండడంచేత, నెల్లూరు జిల్లాలోని గూడూరు మైకా పరిశ్రమకు ప్రసిద్ధిచెందిన దవడంవల్ల, నెల్లూరుజిల్లా సంపన్నమైందనే అభిప్రాయం చాలమందిలో ఉంది. ఈ క్రింద ఇచ్చిన గణాంక వివరాలు పరిశీలిస్తే వాస్తవిక పరిస్థితులు అర్థమవుతాయి; అపోహలు విడిపోతాయి.

—తరువాయి 10 వ పేజీలో



మొల్ల జయంతిలో డాక్టర్ నాయని కృష్ణకుమారిని శ్రీ ఆర్. ఎల్. రెడ్డి సన్మానిస్తుంటే, డాక్టర్ గోపాలరెడ్డి సంతోషిస్తున్నారు.

# శ్రీనాథుడి సమకాలికురాలే కవయిత్రి మొల్ల

**ఆర్. ఎల్. రెడ్డి షష్టిపూర్తి సందర్భంలో జరిగిన మొల్లజయంతి**

రెండేళ్ళుగా బకాయిపడివుండిన వర్ధమాన సామాజికుల మొల్లజయంతి మొన్న ఆరెల్ రెడ్డి షష్టిపూర్తి సందర్భంలో సాహిత్య సమారాధనగా యిదొక్కాని, రెండోరోజు కార్యక్రమంగా 19 తేదీ టౌన్ హాల్లో జరిగి, కొంతవరకు పాతబాకీ తీర్చుకో గల్గింది. ప్రకటిత కార్యక్రమం ప్రకారం సభాధ్యక్షురాలు – ప్రముఖ రచయిత్రిగా చెలామణికావస్తున్న అభినేత్రి శ్రీమతి పాలువాయి భానుమతమ్మ రాలేకపోవడం సాహిత్యాభిమానుల నెత్తిన పాలలోసి నట్లే అయ్యింది – ఇతరులసంగతెట్లా వున్నా! శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రి అధ్యక్షించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగుశాఖ రీడరు డాక్టరు నాయని కృష్ణకుమారి మొల్లనుగూర్చి ఉపన్యసించి శ్రీ ఆరెల్ రెడ్డి తల్లి సరస్వతమ్మ పేర సన్మానం అందుకొన్నారు.

కృష్ణకుమారిగారి ఉపన్యాసం స్థూలంగా ఒకటొక్క అంశానికి పరిమితంగా సాగింది. సాధారణంగా వర్ధమాన సమాజ జయంతి సభల్లో సన్మానాలు పొందేవారు ప్రత్యేకాంశాలను ఎన్నుకోకుండా, దేన్నిగురించీ సకరంగా తెల్పిచెప్పకుండా, సకలవిషయాలూ స్పృశ్యాస్పృశ్యంగా పలాయిస్తుంది, ఏదో ఊకదంపుడు చేసిపోవడం అలవాటై పోయింది. ఏదైనా ఒక్కఅంశాన్నిగురించి సమగ్రంగా, సాధికారంగా మాట్లాడ్డమన్నది అరుదైపోయింది. అందువల్లవాళ్ళ పాడిందే పాడుతుంటే, మనం వినిందేవినడం జరుగుతూ వస్తూంది. మొల్ల కవితా వైభవం, పాత్ర చిత్రణావైదగ్ధ్యం వగైరా విషయాలన్నీ చెప్తూ, పద్యాలు గద్యాలు ఏకరువుపెడితే అది పురాణకాలక్షేపం అవుతుందేమోగాని, సాహిత్యోపన్యాసం అనిపించుకుంటుందా? మొన్నటి మొల్ల జయంతి ఆ గాడిలో పడకపోవడం కొందరికి నిరాశకలిగించివుంటే వుండవచ్చుగాని మొత్తంమీద ఈ జయంతిసభలు వస్తుశోధనాత్మక ఉపన్యాసాలకు వేదికకావడమే సముచితం, సమంజసం.

కృష్ణకుమారి మొల్ల కవయిత్రి కాల నిర్ణయ చర్చకే పరిమితమైంది. అదృష్టం కొద్దీ మనకు కవులు, మహాకవులు వున్నారు. కాని వారి జీవితాలకు సంబంధించిన వివరాలు మనకు అందుబాటు లేకపోవడం మన దౌర్భాగ్యం. చాలామంది కవులు ఎప్పుడు పుట్టారు, ఏప్రాంతానికి చెందినవారు అంటే నికరమైన సమాధానాలు దొరకడంలేదు. అట్టాంటి వివరాలను కవులే అందివ్వకుండా పోయారు. ఆత్మస్తుతి యిష్టంలేక పోవడంవల్లనేమో, తమను గురించిన కనీస వివరాలుకూడా అందివ్వలేదు; సాంఘిక చరిత్రను తెలియ చేయలేదు.

కావ్యాలనుబట్టి కవుల కాలనిర్ణయం జరగడం కష్టతరమైంది. ఆశ్వాసాంత గద్యలో ఆశ్రయించిన రాజులవల్లనే తేలాలి. కాని మొల్లకు సంబంధించి అదికూడా వీలుకావడంలేదు. ఆమె తన కావ్యాన్ని శ్రీరామచంద్రుడికే అంకితమివ్వడంవల్ల ఆమె ఎప్పటిది అంటే నిర్దిష్టంగా చెప్పగల ఆధారాలు దొరకడంలేదు.

మొల్లనుగూర్చి పుక్కిటిపురాణాలు చాలా వున్నాయి. అవన్నీ నమ్మదగినవి కావు. కాని ఆ రోజుల్లో స్త్రీలకు కవిత్వం చెప్పడం గౌరవప్రదంగా లేకపోయినా వస్తూంది.

తన వ్యక్తిత్వంవల్ల, కవిత్వంవల్ల మొల్ల తిక్కన శిష్యురాలుగా పరిగణింపబడుతుంది. కవిత్వపరంగా చూస్తే ఇద్దరికీ దగ్గర సంబంధముంది. 'అతి యతి వలుకుల కాపాడి సందించి'నట్లు కవిత్వం చెప్పానని తిక్కన అంటే, మొల్ల తేనెసోక, చిన్న చిన్న పదాలతో కవిత్వం వ్రాస్తానని చెప్పుకుంది. ఆమె తిక్కన శిష్యురాలనే వినిపిస్తుంది.

తొలితెలుగు కవయిత్రి అయిన మొల్ల కాలనిర్ణయం గురించి పలురకాల అభిప్రాయాలున్నాయి. 14 శతాబ్ది మొదలు, 16 శతాబ్ది దాకా చెప్తున్నా, ఐతే అవి ఎక్కువగా కట్టుకథలే. నారసపోయుడు, నన్నపార్యుడు,

—తరువాయి 10 వ పేజీలో


# అధిక దిగుబడికి అధిక పోషణనిచ్చే ఎరువులు ముఖ్యం



గ్రోమోర్ 14-35-14
GROMOR N-P-K 14-35-14
GROMOR AMMONIUM PHOSPHATE 28-28-0
గ్రోమోర్ 28-28-0

చేనుకు చేవ, రైతుకు రొక్కం-గ్రోమోర్

coromandel gromor
కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్

AIYARS. CF-479 TL

# సోమశిల- పంత్ వివరణ

## ప్లానింగ్ కమిషన్ ఆమోదించింది- ఐదవ ప్రణాళికలో చేర్చబడింది- ఇక మనదే బాధ్యత!

సోమశిల ప్రాజెక్టు పని వెంటనే ప్రారంభమయ్యేట్టు చూడవలసిందిగా కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ కె. సి. పంత్‌కు రాజ్యసభ సభ్యుడు శ్రీ ఎన్. జనార్దనరెడ్డి ఇటీవల తిరుపతిలో ఒక నివేదిక సమర్పించాడు. దానికి ఢిల్లీ నుండి పంత్ జనార్దనరెడ్డికి జవాబు వ్రాశాడు-

సోమశిల ప్రాజెక్టును ఆంధ్ర ప్రభుత్వం రెండు దశలలో చేపట్టుంది. మొదటి దశకు 17 కోట్ల 20 లక్షలు ఖర్చవుతుంది.

### జిల్లావార్తలు

అది పెన్నా డెల్టా క్రింద ప్రస్తుతం వున్న ఆయకట్టును స్థిరీకరిస్తుంది. అదికాక కనుపూరు కావలి కాల్వలు, సోమశిల రిజర్వాయరునుండే నేరుగా ప్రారంభమయ్యే ఉత్తర దక్షిణ కాల్వలకు నీటివసతి కల్గిస్తుంది. మొదటిదశకు ప్లానింగు కమిషన్ ఆమోదంతెల్పింది. దీనిని ఆంధ్రప్రభుత్వం ఐదవ పంచవర్ష ప్రణాళికలో చేర్చింది. నిధుల పరిస్థితి మెరుగైనవెంటనే ఆంధ్ర ప్రభుత్వం పని ప్రారంభిస్తుంది.

-ఇదీ పంత్‌గారి జాబు. ప్లానింగ్ కమిషన్ ఆమోదించిందని, పంచవర్ష ప్రణాళికలో చేర్చబడిందనే ధృవీకరణ తప్ప, ఇందులో కొత్తవిషయాలేమీలేవు. సోమశిల నిర్మాణంలో కేంద్రం బాధ్యత ఏమీలేదనేది దీనివల్ల స్పష్టమవుతున్నది. ఆంధ్రప్రభుత్వమే నిర్మించాలి. అది అయ్యేపనా? సోమశిల వచ్చేపనా?

ఆందోళన వుంటే తప్ప, ఆంధ్ర ప్రభుత్వంమీద ఒత్తిడి తేగలిగితే తప్ప, ఈ ఆర్థిక దుస్థితిలో, సోమశిల నిర్మాణం సాధ్యంకాదు; దానివిషయమే ప్రభుత్వం తలపెట్టదు. మళ్ళీవొక సోమశిల సమావేశాన్ని భారీఎత్తున ఏర్పాటుచేసి ముఖ్యమంత్రి వగైరాలను పిల్చి చెప్పుకోవడం అవసరం.

సోమశిల రాకుంటే డెల్టాకూడా దెబ్బతిని పోతుందనేది ఈ సంవత్సరంకూడా రుజువైంది. ఆగస్టు వచ్చినా వర్షాలులేవు, ఏటికి నీళ్ళులేవు, నార్లకుకూడా గతిలేదు. నెల్లూరుజిల్లా రైతులు సోమశిలను చావు బ్రతుకుల సమస్యగా తీసుకొని పోరాడి సాధించుకుంటేతప్ప మోక్షంలేదు.

' ' '

30 తేది మద్రాసుకు పోతుండిన రాష్ట్రపతి శ్రీ గిరిగారిని గూడూరు స్టేషన్‌లో కలుసుకొని సోమశిలనుగూర్చి మరొక నివేదిక ఇచ్చాడు. సోమశిల ప్రాజెక్టు రెండవదశ తప్ప గూడూరు, రాపూరు, వెంకటగిరి, సూళ్ళూరుపేట తాలూకాలకు మరో ఆశలేదని; రెండవ దశకు ప్లానింగ్ కమిషన్ చేత హామీ ఇప్పించవలసిందని; ప్రాజెక్టు పునాదులు వగైరాలు రెండవ దశకు అనుగుణంగా వేసేట్లు చూడవలసిందని జనార్దనరెడ్డి ఆ నివేదికలో రాష్ట్రపతిని కోరాడు.

గిరిగారు సరేనన్నట్లుగా తలవూపారు.

### తూపిలిచెరువు...

విద్యావిషయాల్లో మాత్రం ఆసక్తి వుండిన జనార్దనరెడ్డికి ఇటీవల వ్యవసాయం నీటిపారుదల మున్నగు సమస్యల విషయంలోకూడా అనురక్తి కలిగినట్లుంది. రాజకీయవాది గదా!

29 తేది తిరుపతిలో చీఫ్ ఇంజనీరు శ్రీ పి. ఆర్. టి. రెడ్డిని, నెల్లూరు ఎస్. ఇ. శ్రీ వెంకటరామరెడ్డిని కలుసుకొని తూపిలి చెరువుకు సంబంధించిన స్వర్ణముఖి బెడ్ రెగులేటర్ విషయం జనార్దనరెడ్డి చర్చించాడు.

అది తొలుత 4 లక్షల స్కీము; రివైజ్డ్ ఎస్టిమేషన్ 9 లక్షలు. దీనిని స్పిల్ ఓవర్ స్కీము క్రింద ఈ సంవత్సరం చేపట్ట బోతున్నామని చీఫ్ ఇంజనీరు చెప్పినట్లు తెలుస్తున్నది.

సంతోషకరమైనవార్తే-అమలు జరిగితే! తూపిలిచెరువు సోమశిల చెల్లెలు. దీనికి సంబంధించి అదుగో ఇదిగో అనే అరచేతి వైకుంఠాన్ని ఈ విలేఖరి కనీసం 1952 నుండి చూస్తున్నాడు, వింటున్నాడు. ఇప్పుడైనా క్రియారూపంలో కనపడితే సంతోషమేగదా!


### చెన్నూరు కొళాయిలు- పదేళ్లకు విముక్తి!

చెన్నూరుకు కొదలు కావడమంటే నీళ్లమోతకు కావడి కావడమనుకునే వాళ్లట వెనకటి రోజుల్లో! గూడూరికి రెండు మైళ్ళలోవుండి, సంపన్న గ్రామమైవుండి, పదివేల జనాభా కల్గివుండి శుభ్రమైన కొళాయినీటికి నోచలేకుండా యింతకాలం వుండిందంటే అది మన గ్రామాభ్యుదయ శీలానికి తార్కాణమనుకోవాల్సిందే!

1962-63 ల్లో చెన్నూరు రక్షిత మంచినీటి పథకానికి శ్రీకారం చుట్టబడింది. జి. వ. వారికి 17 వేలు దానంచేయగా, గ్రామస్థులు 13 వేలు విరాళాలు యివ్వగా, మొత్తం 30 వేలకు పైపులు కొనిపెట్టుకున్నారు. పని నిల్చిపోయింది. సరిగ్గా ఒక్క దశాబ్దం తర్వాత- 1972-73 లో - కరువు నిధులనుంచి 60 వేలు, పంచాయితీనుండి 30 వేలు, గ్రామస్థులద్వారా 50 వేలు, పబ్లిక్ కొళాయిలద్వారా 10 వేలు- కల్లు మొత్తం ల॥ 80 వేలు వెచ్చించారు. అప్పట్నుంచీ పనిసాగిస్తే మొన్న 17 తేదికి కొళాయిలనుండి నీళ్ళుకారాయి. మంత్రి సముడు శ్రీ రేబాల దశరథరామరెడ్డి చేతి మీదుగా ప్రారంభోత్సవం జరిగింది. కలెక్టరు శ్రీ కె. ఓబయ్య బావుల వద్ద గల మోటారుకు స్విచ్ఛాన్‌చేశారు. వెంకటగిరి మాజీ యం. యల్. సి. శ్రీ యాచేంద్ర అధ్యక్షించారు.

గూడూరు సమితిరాజు శ్రీ సి. సి. ఆర్. గోపాలరెడ్డి హరిజనవాడలకు, తుంగపాళా

—కొరవ 11 వ పేజీలో



ఆర్. ఎల్. రెడ్డి షష్టిపూర్తి పూలవేదికమీద: ఎడమనుండి డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి, ఆర్. ఎల్. రెడ్డి, డాక్టర్ బి. ఎన్. రెడ్డి, దీపాల పిచ్చయ్యశాస్త్రి తదితరులు


### సూళ్ళూరుపేట గ్రామపంచాయతి
## టెండరు నోటీసు

నెల్లూరుజిల్లా సూళ్ళూరుపేట గ్రామపంచాయతీకి చెందిన ఈ క్రింది తెలిపిన పనులు చేయుటకు తే 12-8-74 వ తేది సోమవారము మధ్యాహ్నము 4 గంటలకు స్వీకరింపబడి అదేరోజు హాజరైన టెండరుదారులయెదుట 4-30 గం స్వీకరింపబడును.

| నెం. | పనివివరము | ఎస్టిమేటు |
| --- | --- | --- |
| 1) | డాక్టరు రామమూర్తి డిస్పెన్సరివద్ద బావి రిపేరు- | రూ 1200 |
| 2) | మన్నారుపోలూరు హరిజనవాడ రేడియోరూము తూర్పువైపున బావి త్రవ్వుట- | రూ 5000 |
| 3) | కోళ్ళమిట్ట హరిజనవాడలో రేడియోరూము నిర్మించుట- | రూ 5000 |

ప్రతి టెండరుదారుడు సరియైన ధరావత్తు కట్టిన రశీదును జతపరచి టెండరు ఇవ్వవలయును. పై టెండర్లు కార్యనిర్వహణాధికారి గారిచేగాని లేక వారి అనుమతిపొందిన వారిచేగాని గ్రామపంచాయతి కార్యాలయములో స్వీకరింపబడును. సదరుపనులు వర్కు ఆర్డరు యిచ్చిన 3 నెలల లోపల పూర్తిచేయవలయును. మిగిలినవివరములు ఆఫీసు పనిచేయువేళలలో తెలుసుకొనవచ్చును.

(సం) జె. జయగోపాల్
కార్యనిర్వహణాధికారి
సూళ్ళూరుపేట గ్రామపంచాయతి.



త్వరలో ప్రారంభం

# రూప్ కళా

టెక్స్‌టయిల్సు షోరూమ్

ట్రంకురోడ్డు - నెల్లూరు.





### వివాహమునకు-ముందు-వెనుక పోయినయవ్వనమును తిరుగా పొందండి!

మీవ్యాధి ఎటువంటిదైనను దిగులుపడవద్దు. పురుషత్వంతక్కువ ఇంద్రియ బలహీనత, బాల్యంలో వృద్ధత్వం, స్వప్నస్కలిత శరీర బలహీనత, అజీర్ణం, మలబద్ధకం, శీఘ్రస్కలితం మూత్రంలో ఇంద్రియం కలిసిపోవుట, నరముల బలహీనత, వివాహమైనతర్వాత నిరుత్సాహంకలుగుట యిటువంటి గుణములుగలవారు శృంగార రహస్యనిపుణులైన డా. సూరజ్ చౌదరిగారిని సంప్రదించండి.

సూరజ్ చౌదరి డిస్పెన్సరి కో-ఆపరేటివ్‌బ్యాంకు యెదుట, (మదీనా హోటలుపెరి ప్రక్కన) 16/112, ట్రంకురోడ్డు—నెల్లూరు.

# నెల్లూరు రీట్రేడింగ్ కంపెని

## (Full Circle Lodi Model Type Retreading)

పాలిటెక్నిక్ ఎదురుగా - నెల్లూరు

## ప్రారంభోత్సవ ఆహ్వానము

4—8—74 ఆదివారం ఉదయం 9 గంటలకు మా నూతన ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం

ఆంధ్రప్రదేశ్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ అధ్యక్షులు

**శ్రీ పి. నరసింగరావు** ఎం. ఎల్. ఎ.

గారిచే జరుపబడునని ప్రకటించుటకు సంతోషిస్తున్నాము.

జిల్లా కలెక్టరు

**శ్రీ కె. ఓబయ్య** ఐ. ఎ. ఎస్.

సభకు అధ్యక్షత వహించుటకు దయతో అంగీకరించారు

జిల్లా బస్ యజమానుల సంఘాధ్యక్షులు

**శ్రీ కలవకూరు వెంకటరెడ్డి** (కె. వి. ఆర్)

మా మొదటి రిట్రేడ్ టైరును ఆవిష్కరించెదరు.

పార్లమెంటుసభ్యులు **శ్రీ బెజవాడ పాపిరెడ్డి** ముఖ్య అతిధులను పరిచయంగావింతురు

## అత్యాధునికమైన రీట్రేడింగ్ ఫ్యాక్టరీ మాది!

ఇక మా కంపెనీ విశిష్టతనుగూర్చి—

మాది సకలపరికర సమన్వితమైన, అత్యాధునికమైన ఏకైక రిట్రేడింగ్ ఫ్యాక్టరీ అని తెలియజేయుటకు సంతసిస్తున్నాము. తాజా సాంకేతిక పరిజ్ఞానము, ఆధునిక యంత్రములతో రిట్రేడింగ్ ఏవిధంగా వుండవలెనో మానవ పొరపాట్లుకు కించిత్తుకూడా ఆస్కారంలేనివిధంగా, టైరు కేసింగుకు ఎలాటి దెబ్బలేకుండా ఆ విధంగా రిట్రేడింగ్ చేయబడు ఫ్యాక్టరీమాది **మా రీట్రేడింగుకు నూటికినూరుశాతం హామీవుంటుంది. సక్రమంగా ఉపయోగించిన టైర్లయితే మా యంత్రాలతో ఒకటైరును ఆరుఏడుసార్లు రీ ట్రేడ్ చేయవచ్చును.** మీరు అదేటైరును ఆరవపర్యాయం రిట్రేడింగుకు తీసుకవచ్చినయెడల మేము వుచితంగా చేసియివ్వగలము

మాకు సాంకేతిక పరిజ్ఞానాన్ని లభింపచేయుటమేకాక, మా పనివారికి పరిపూర్ణమైన శిక్షణనిచ్చి, అన్నివిధాల సహాయ సహకారాలు అందించిన విఖ్యాత **అనమల్లియాస్ రిట్రేడింగ్ కార్పొరేషన్ (మద్రాసు) వారికి మా హృదయపూర్వక ధన్యవాదములు** తెలుపుకోవడం ఈసమయంలో మాధర్మంగాభావిస్తున్నాము.

**మోపూరు రఘునాథరెడ్డి**
పార్టనర్

(ఫోన్ : కోవూరు 94)
Grams : NELTREADS

**కాటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి** ఎం. ఎ
మేనేజింగ్ పార్టనర్

Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thippiramivari Street, Nellore, A. P.